క్లుప్తంగా

షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాపురావు

సాక్షి ఎఫెక్ట్..

నేరడిగొండ: బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద బస్సు షెల్టర్ లేక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సాక్షిలో ఈనెల 6న 'బస్ కోసం పడిగాపులు' అనే కథనాన్ని ప్రచురితమైంది. దీనికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు స్పందించారు. బస్ షెడ్ నిర్మాణం కోసం రూ.3 లక్షలు మంజూరు చేయడంతో పాటు ప్రయాణికుల దాహర్తి తీర్చేందుకు బోరు వేయిస్తానని తెలిపారు. ఆదివారం బోథ్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో పనులు పూర్తయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: బీఆర్ఎస్‌తోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. ఆదివారం దుర్గానగర్‌లో నూతనంగా ఏర్పాడిన దుర్గభవాని నగర్ కాలనీగా నామకరణం చేశారు. అందులో భాగంగానే ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభకు హాజరయ్యారు. చైర్మన్‌ను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాలనీవాసులు ప్రశాంత్ ఉన్నారు.

త్వరలో అంబేడ్కర్ భవనం ప్రారంభం..

దళితుల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా పట్టణంలో నూతనంగా అంబేడ్కర్ భవనాన్ని నిర్మిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. కైలాస్‌నగర్‌లో నిర్మిస్తున్న అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలల్ అజయ్, కోఆప్షన్ సభ్యుడు సంజయ్, శంకర్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న దుర్గం శేఖర్

ఆదిలాబాద్‌టౌన్: అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దుర్గం శేఖర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడారు. రాంనగర్ సంఘమిత్ర వెల్ఫేర్ ద్వారా ఈనెల 14న ఉత్సవాలు నిర్వహించేందుకు రూ.10 వేలు అందజేయడం జరిగిందన్నారు. 13న సాయంత్రం విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు మేకల మల్లన్న, మల్యాల స్వామి, రత్నజాడే ప్రజ్ఞకుమార్, సోదల సుదర్శన్, రాజు మస్కే, రాజు పటాడే, బాబాసాహెబ్ జబడ్, రాంచందర్ మహాత్మా, ప్రశాంత్, మల్యాల మనోజ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి: అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 14న ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనం వద్ద అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు రాథోడ్ బన్సిలాల్, అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కలే శివాజీ, దత్త పరత్వాగ్, సునీల్, రాథోడ్ సంజీవ్, బాపురావ్, సత్యానంద్ పాల్గొన్నారు.

విద్యార్థులు దృఢంగా మారాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు చదువు, జీవితం పట్ల శ్రద్ధ కనబర్చి దృఢంగా మారాలని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. ఆదివారం కళాశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ శిక్షకుడు ఓంప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వామప్, ధ్యానం, సుదర్శన క్రియ, యోగాపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సుదర్శన క్రియ చాలా అద్భుతంగా ఉందని, ధ్యానం, యోగా ద్వారా విద్యార్థులు కొత్త ప్రపంచాన్ని వీక్షించారని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

రాంజీగోండ్‌కు ఘన నివాళి

- ఘనంగా వర్ధంతి
- పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న తుడుం దెబ్బ నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: రాంజీగోండ్ త్యాగాన్ని వృథా కానివ్వమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షుడు గోడం గణేశ్ అన్నారు. ఆదివారం మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు ప్రాంతంలోని కుమరం భీంగూడలో మర్సుకోల రాంజీగోండ్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకొని రాంజీగోండ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావ్, వెట్టి మనోజ్, ఐటీడీఏ డైరెక్టర్ కురేంగే తానాజీ, ఆదిలాబాద్ రూరల్ వైస్ ఎంపీపీ జంగు, గోడం రేణుక, పెందూర్ పుష్పరాణి, ఉయిక ఇందిరా, మెస్రం గంగాదేవి పాల్గొన్నారు.

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలిలో రాంజీగోండ్ 163వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి మెస్రం మీనా, వార్డు మెంబర్ మెస్రం దుర్గు, పార్వతి, మెస్రం సుభాష్, తార, ప్రీతి, లక్ష్మి పాల్గొన్నారు.

పర్ధాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా ఆదివాసీ పర్ధాన్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రాంజీగోండ్ వర్ధంతిని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాంజీగోండ్ విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మడావి శంకర్, డివిజన్ అధ్యక్షుడు వామన్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఆదివాసీల హక్కుల కోసం బ్రిటీష్ వారితో పోరాడి అమరుడైన మర్సుకోల రాంజీగోండ్ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గోండ్‌గూడ పటేల్ మడావి ఇంద్రు ఆధ్వర్యంలో రాంజీగోండ్ చౌక్ వరకు ర్యాలీగా వచ్చి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్కబాపురావ్, గోండ్‌గూడ, నాగోరావ్, కుడ్మేత గోద్రు, సిడాం లచ్చు, కుర్సేంగా శ్రీకాంత్, పెందోర్ విష్ణు, కోవ లాల్‌దేవ్, జలపత్‌రావ్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో, చంపెల్లి గ్రామంలో రాంజీగోండ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నైతం బాలు, ఆడ శంకర్, నైతం సీతారాం, ఆడ సంతోశ్, కొరంగే జంగ్‌షా, చందర్‌షావు, ఫక్రు, గణేశ్, నాందేవ్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని అందర్‌బంద్ గ్రామంలో ఆదివారం రాంజీగోండు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ యాదవ్, భీంపూర్ సర్పంచ్ లింబాజీ, గ్రామ పెద్దలు మర్సుకోల తుకారం, మాజీ జెడ్పీటీసీ మనోహర్, ముకుంద్‌రావు, మెస్రం సంజీవ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలో రాంజీగోండ్ వర్ధంతిని ఆదివారం ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అత్రం మహేందర్ మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల కోసం రాంజీగోండ్ చేసిన పోరాట స్ఫూర్తి కొనియాడారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు భీముడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

ఆదిలాబాద్‌రూరల్: రాంజీగోండ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వెంకటనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గల రాంజీగోండ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి, పీవైఎల్ నాయకులు గణేశ్, ఆనంద్ పాల్గొన్నారు.



బేల: నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలో రాంజీగోండ్ చౌక్‌లో వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవ హక్కులవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగ్‌రావు మాట్లాడుతూ.. రాంజీగోండ్ చరిత్రను నాటి పాలకులు బయటకు రాకుండా చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ చైర్మన్ మర్సుకోల తిరుపతి, సుగుణక్క, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు, నాగోరావు, రాందాస్, రామారావు, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న భుజంగ్‌రావు



ఇచ్చోడ: నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు



తాంసి: అందర్‌బంద్‌లో..



ఇంద్రవెల్లి: పూజలు చేస్తున్న ఆదివాసీలు

'డీఎస్పీతోనే పేదల రాజ్యం సాధ్యం'

జైనథ్: డీఎస్పీతోనే పేదల రాజ్యం సాధ్యమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేశ్ మహారాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని భోరజ్ వద్ద ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు గూడ గ్రామం నుంచి గిమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యం కోసం విశారదన్ మహారాజ్ 10 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగన్న, రాజీవ్, ఓమన్న, బిక్కి దత్తు, దేవన్న, సురేందర్, ముక్కెర అశోక్, సంతోశ్ పాల్గొన్నారు.

అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లో పేదలకు భోజనం వడ్డించారు. స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేశారు. సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్, సంగెం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు సుధీర్ కుమార్ సంగెం, మహేందర్ రెడ్డి, సలీమ్, సుభాష్, పవన్, శేఖర్, లఖన్, ఖూరె సురేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎల్లమ్మ నాటక ప్రదర్శన

తాంసి: భీంపూర్ మండలంలోని గోముత్రి గ్రామంలో శనివారం రాత్రి ఎల్లమ్మ నాటక ప్రదర్శన నిర్వహించారు. అర్లి(టి) గ్రామానికి చెందిన కళాకారుల గురువు రుద్ర గంగయ్య, పిట్ల రమేశ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ, పరశురాముడు, పార్వతి వేషధారణలతో పాటలను ఆలపిస్తూ.. ఎల్లమ్మ నాటకాన్ని ప్రదర్శించారు. సర్పంచ్ వేణు, గ్రామపెద్దలు నాగయ్య, జీవన్, కళాకారులు వెంకటి, కిష్టయ్య, వన్‌దీప్, నగేశ్, మనీష్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

జైనథ్: జాతీయ రహదారిపై తరోడ గ్రామం సమీపంలోని వంతెన కుంగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. ఆదివారం ఆమె రవాణా, జాతీయ రహదారుల కేంద్ర మంత్రిత్వశాఖ రీజినల్ ఆఫీసర్ కుశ్వాతో ఫోన్‌లో మాట్లాడారు. కొత్త వంతెన నిర్మించడానికి టెండర్ ప్రక్రియ ఆలస్యం అవుతుందన్నారు. ప్రజల కష్టాలను దృష్టిలో పనులు చేపట్టాలన్నారు. రానున్న వర్షకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

ఇంద్రవెల్లి: బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యాలయంలో మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని వడగామ్ పరిధిలోని జెండాగూడ గ్రామానికి సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి రోడ్డు లేదని, వాగు వద్ద కల్వర్టు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసువచ్చారు. వడగామ్ నుంచి జెండాగూడ రోడ్డు నిర్మాణానికి రూ.39 లక్షలతో బీటీ రోడ్డు మంజూరైందన్నారు. త్వరలో టెండర్లు వేసి రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. పలువురు బీఆర్ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, సర్పంచ్‌లు ఆడే విజయ, శారద, ఆత్రం రత్తుబాయి, దేవ్‌పూజే మారుతి, షేక్ సుఫీయన్, తోడసం హరిదాస్, ఆత్రం ధర్ము, ఆత్రం మహేశ్వర్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

అన్ని పండుగలకు సమ ప్రాధాన్యం

తాంసి: రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు సమ ప్రాధాన్యం ఇస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదివారం మండలంలోని పొన్నారి గ్రామంలో ముస్లిలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలను ప్రతిఏడాది రంజాన్ కానుకలు అందజేస్తుందన్నారు. ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, వైస్ ఎంపీపీ రఘు, నాయకులు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అ'పూర్వ' సమ్మేళనం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 2002 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. చాలా రోజుల తరువాత కలుసుకోవడంతో చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరిఒకరూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని సరదాగా గడిపారు. కుమురం భీం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు మాట్లాడుతూ.. అపూర్వ సమ్మేళనంలో కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో దుర్వ జలపత్, జాటోత్ చందు, చందన్, బలిరాం, ప్రవీన్, మెస్రం సోనేరావు, సాయి ప్రసాద్, శంకర్, సుభాష్, లక్ష్మణ్, రాంచందర్, శ్రీనివాస్, దిలీప్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని చాందా (టి) గ్రామానికి చెందిన గంగాపుత్ర యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా టప్రే పొచ్చిరాం, అధ్యక్షుడిగా టప్రే సతీశ్, ప్రధాన కార్యదర్శిగా భావునే మహేశ్, ఉపాధ్యక్షుడిగా మధుకర్, సహాయ కార్యదర్శిగా గంగారాం, కోశాధికారిగా ఇప్ప రాకేశ్, అరవింద్, నాందేవ్, ఆనంద్‌రావ్, మారుతి, తదితరులను ఎన్నుకున్నారు.

ఫొటోగ్రాఫర్ కార్యవర్గం..

ఇచ్చోడ: మండల కేంద్రంలో ఆదివారం ఫొటోగ్రాఫర్స్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొన్‌పెల్లి గోవర్ధన్, అధ్యక్షుడిగా మచ్చ అజయ్, ఉపాధ్యక్షుడిగా దయాకర్, ప్రధాన కార్యదర్శిగా చాకటి రమేశ్, సభ్యులుగా సుభాష్, మహేశ్, వంశీకృష్ణలను ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన సభ్యులు

'అర్థం లేని ఆత్మీయ సమ్మేళనాలు'

బోథ్: బోథ్‌లో ఎన్నో సమస్యలు ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా అర్థం లేని ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రమైన బోథ్‌లో ఫైర్‌స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గ్రంథాలయానికి భవనం, క్రీడా మైదానాలు లేవన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై లేని చిత్తశుద్ధి..

బోథ్: బీఆర్ఎస్ నాయకులకు అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని బీజేపీ నాయకులు రామెల్లి భోజన్న అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బోథ్ నుంచి నిగిని వరకు రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. సమ్మేళనాల పేరుతో ప్రజలకు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

ఓసీల సంక్షేమానికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ఓసీల సంక్షేమానికి కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో సంఘ భవనంలో జిల్లా ఓసీ సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జనగం సంతోశ్, శివప్రసాద్ రెడ్డిలతో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ.. సమస్యల పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారుల్లో రుగ్మతల నివారణకు కృషి చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: మానసిక ఎదుగుదల లోపం ఉన్న చిన్నారుల రుగ్మతల నివారణకు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ద్వారకానగర్‌లో విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన థెరపీ సెంటర్‌ను ఆదివారం ప్రారంభించారు. చిన్నారులు మాట్లాడేందుకు వీలుగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, కౌన్సిలర్లు బండారి సతీశ్, ఆకుల ప్రవీణ్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే

సీసీరోడ్ల నిర్మాణాలకు బ్రేక్

- గత నెల 27నుంచి సీఆర్‌డీ సర్వర్ లాక్
- నిలిచిపోయిన పనులు
- ఆన్‌లైన్‌లో నమోదు కాని వివరాలు



బేలలో ప్రారంభం కానీ సీసీరోడ్డు పనులు

బేల: గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న సీసీరోడ్ల నిర్మాణాలకు బ్రేక్ పడింది. గత నెల 27న సీఆర్‌డీ (కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్) సర్వర్ లాక్ కావడంతో ఎక్కడిక్కడే పనులు నిలిచిపోయాయి. మంజూరైన పనుల్లో సగం వరకు మాత్రమే పూర్తయ్యాయి. సర్వర్ లాక్‌తో ఇప్పటికే చేసిన పనులు, ఇక ముందు చేపట్టే పనుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో బిల్లులు వస్తాయో? లేదోనని కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. బేలలో రూ.50 లక్షల నిధులు మంజూరైతే రూ.25 లక్షల పనులు సైతం పూర్తికాలేదు.

గ్రామాలకు మంజూరైన నిధులు..

పంచాయతీ రాజ్ అధికారుల ప్రతిపాదనలతో 2022- 23 సంవత్సరానికి మండలంలోని 37 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైయినేజీల నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం కింద నిధులు రూ.4 కోట్లు మంజూరయ్యాయి. అత్యధికంగా బేల, దహెగాం పంచాయతీల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు, ఎకోరికు రూ.35 లక్షలు, పోనాల, మణియార్‌పూర్‌లకు రూ.30 లక్షలు, బెదోడ, సిర్సన్న, పాటన్‌లకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. గూడ, బాది, సదల్‌పూర్‌లకు రూ.15లక్షలు, మిగతా గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నిధులు మంజూరయ్యాయి.

27న సీఆర్‌డీ సర్వర్ లాక్..

మంజూరైన సీసీరోడ్లు, డ్రైయినేజీల నిర్మాణానికి ఎంపీడీవో కార్యాలయంలోని ఈజీఎస్ కంప్యూటర్ కేంద్రంలో మాస్టర్ జనరేట్‌లు గత నెల 27 కంటే ముందే పూర్తయ్యాయి. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన పనుల వర్క్ ఐడీని బువన్ యాప్‌లో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంట్రీ చేసి, పని ప్రదేశాన్ని ఫొటో తీస్తారు. ఈ పనులకు ఒక కూలీ పేరుతో పని డిమాండ్‌ను నమోదు చేసి, మాస్టర్‌లను జనరేట్ చేశారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్‌లో పంచాయతీ రాజ్‌శాఖకు నివేదించారు. సీసీరోడ్లు, డ్రైయినేజీల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్న క్రమంలో 27న సీఆర్‌డీ సర్వర్ లాక్ అయింది. దీంతో పనులు నిలిచిపోయాయి.

అందరినీ కదిలించేదే కవిత్వం



మాట్లాడుతున్న కవులు

ఆదిలాబాద్: సామాజిక మార్పులను నిరంతరం గమనిస్తూ సమస్యను ఎత్తి చూపి, అందరినీ కదిలించేదే నిజమైన కవిత్వమని జిల్లా ప్రముఖ కవి డాక్టర్ ఉదారి నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని టైలర్స్ కాలనీలో ఆదివారం ఐత్వారం ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు కవితలను వినిపించారు. అనంతరం ఉదారి నారాయణ మాట్లాడుతూ.. కవిత్వానికి ఎల్లలు లేవన్నారు. పేరుపొందిన కవులు, రచయితలు నూతన కవులను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో శైలజ, సరిత, ప్రశాంత్, వరప్రసాద్ రాజు వంశీ, లింగన్న, నర్సింలు అశోక్ పాల్గొన్నారు.